# రైతుల పట్ల అధికారులు.. నిర్లక్ష్య వైఖరి వీడాలి

: ప్రజలకు ఉచిత ఇసుక అందేలా చర్యలు చేపట్టాలి



**కర్నూలు అర్బన్ మే 4 ప్రభాతవార్త :**
కల్లూరు మండలం పెద్దటేకూరు పంచాయితీ దొడ్డిపాడు గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ క్వామర్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతులు భూ సంబంధిత, సాగునీటి, పంట నష్టపరిహారం వంటి పలు సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రైతులు పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడం బాధాకరమని, రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాటసాని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుక అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న విధానానికి విరుద్ధంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలో కొందరు వ్యక్తులు ఇసుక రవాణాను అడ్డుకుని, డంపుల్లో నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఈ ఉచిత ఇసుక విధానం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని, ఇలాంటి అక్రమాలు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకుని జిల్లాల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు ఉచిత ఇసుక అందేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దటేకూరు గ్రామ నాయకులు హనుమంత రెడ్డి, దొడ్డిపాడు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు | నంద్యాల
వార్త
5 మే 2026 మంగళవారం పేజీలు 4

# దివ్యాంగుల సాధికారతకు.. పథకాలు

: 70 మందికి మూడు చక్రాల మోటార్ వాహనాల పంపిణీ






**కర్నూలు, మే 04, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ (ఇంచార్జి) నూరుల్ ఖమర్ తెలిపారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా బలపడాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు మూడు చక్రాల మోటార్ సైకిల్ వాహనాలను ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. జిల్లాలో మొత్తం 70 మందికి ఈ వాహనాలు మంజూరు చేయగా, ప్రతి నియోజకవర్గానికి 10 మందికి చొప్పున అందజేసినట్లు వెల్లడించారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలోనే వాహనాలు అందించే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయడం, చట్టబద్ధ హక్కుల అమలు వంటి అంశాలను ప్రస్తావించారు. "సుభయాన్-అభయాన్" కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కార్యాలయాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమస్యలపై సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, ఈ వాహనాల పంపిణీతో లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఒక్కో వాహనం సుమారు లక్ష రూపాయల విలువ కలిగి ఉందని చెప్పారు. దివ్యాంగులు సరైన ప్రోత్సాహం పొందితే అన్ని రంగాల్లో రాణించగలరని పేర్కొన్నారు. ఇంద్రధనస్సు" కార్యక్రమం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రాజకీయ అవకాశాలు వంటి పలు ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల చైర్మన్ నారాయణస్వామి మాట్లాడుతూ, దివ్యాంగులకు పెన్షన్లు పెంచడం, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వంటి చర్యలు రాష్ట్రంలోనే ప్రత్యేకమని తెలిపారు. దివ్యాంగులకు రూ. 6,000, డయాలసిస్ బాధితులకు రూ.10,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పెన్షన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దివ్యాంగులకు ఉచిత వాహనాలు, పెన్షన్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు మెగా కేక్ తో పాటు మూడు చక్రాల మోటార్ వాహనాలను అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమ..పోలీసులు..ఆత్మహత్య..!



- రాజకీయ ప్రమేయంతో పోలీసుల అత్యుత్సాహం
- పోలీసుల వేధింపులే ఆత్మహత్యకు కారణం అంటున్న బాధితులు
- ప్రైవేటు కంప్లెంట్ కు సిద్ధమైన తల్లిదండ్రులు

• వివరాలు 2లో

సంవత్సరాలుగా ప్రేమించాడు.. ఆపై బ్రేకప్ చెప్పుకున్నారు.. తన ప్రేమను మర్చిపోలేక.. మళ్ళీ అమ్మాయి వెంట పడ్డాడు.. అమ్మాయి తరపున రాజకీయ పార్టీ ప్రతినిధి ఎంటర్ అయ్యాడు.. అతని మాట మేరకు పోలీసులు ప్రేమికుడిని స్టేషన్ కు పిలిపించారు.. పోలీస్ స్టైల్ లో విచారించారు.. హెచ్చరించారు.. అమ్మాయి జోలికి వెళ్ళనని హామీ పత్రం రాయించుకున్నారు.. అంతటితో ఆగక మొబైల్ ఫోన్ తీసేసుకున్నారు.. అతని వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించారు. ఆ మరసటి రోజు ప్రేమికుడు ఉరి వేసుకుని చనిపోయాడు. ఇప్పుడు ఆ మృతికి ఎవరు కారణం.. ఎవరికి వారు తమకు సంబంధం లేదంటూ తప్పించు కుంటున్నారు.. మరి పోయిన ప్రాణానికి లెక్క చెప్పాల్సింది ఎవరు..

**కర్నూలు, మే 04, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని శ్రీరామ నగర్ కు చెందిన సతీష్ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ఒక యువతితో కొన్ని సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నాడు. ఈ మధ్యకాలంలో వారి ప్రేమకు బ్రేకప్ వచ్చింది. దీంతో ఇద్దరు దూరంగా ఉంటున్నారు. అయితే సతీష్ ఆ అమ్మాయిని మర్చిపోలేక తిరిగి వెంట పడసాగాడు. దీంతో అమ్మాయి కుటుంబ సభ్యులు గట్టు తిలక్ అనే తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన వ్యక్తిని సంప్రదించారు. అతను సంబంధిత త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వారికి విషయం చెప్పి వివాదం పరిష్కరించాలని సూచించారు. ఆ మేరకు పోలీసులు సతీష్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. పోలీస్ స్టైల్ లో విచారించారు. అతని మొబైల్ ఫోన్ తీసుకొని అందులో కొన్ని అభ్యంతరకర ఫోటోలు వీడియోలను తొలగించారు. అదే క్రమంలో అమ్మాయి జోలికి వెళ్ళనని హామీ పత్రం రాయించుకున్నారు. అయితే ఫోన్ మాత్రం ఇవ్వలేదు. వారం రోజులపాటు ఆ అమ్మాయి జోలికి వెళ్లకుంటే ఫోన్ ఇస్తామని పోలీస్ స్టైల్ లో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సతీష్ వారి ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు. అతడు రాసిన సూసైడ్ నోట్లో తన ప్రేమ విఫలం కావడమే కారణమని చెబుతూ.. గట్టు తిలక్ వలన తనకు మనస్థాపం కలిగిందని కూడా పేర్కొన్నాడు.

సతీష్ ఆత్మహత్య విషయంలో బిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రేమ విఫలం కావడం మాత్రమే కారణమని పోలీసులు పేర్కొంటున్నారు. వారి ప్రేమను పూర్తిగా తుంచివేయడంలో గట్టు తిలక్ పాత్ర ఉందని వైసిపి నేతలు చెబుతున్నారు. అయితే పోలీసులు తీవ్రస్థాయిలో ఇబ్బంది పెట్టడమే కారణమని మృతుని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ వివాదంలో గట్టు తిలక్ చెప్పడంతోనే పోలీసులు స్పందించారని బాధితులు చెబుతున్నారు. అయితే కొన్ని సంవత్సరాలుగా కలిసి ఉన్న జంట విషయంలో వివాహం చేయాల్సింది పోయి.. ఇలా ప్రవర్తించడం సబబు కాదంటున్నారు. అంతేగాక ఇద్దరి ఇష్టంతోనే..

## ఆర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి

– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు




**కర్నూలు మున్సిపల్, మే 4, ప్రభాతవార్తః**
ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఆర్జీలను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎన్జీఓ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులు రాగ వాటి పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా.ఎం రఘు, ఎం ఈ మనోహర్‌రెడ్డి, ఇంచార్జీ మేనేజర్ జునైద్, ఆరో వ స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టీడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే తెలుగుదేశం పార్టీ - మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

– మెట్టుపల్లిలో రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణి



**అవుకు రూరల్, మే 4, ప్రభాతవార్తః**
అభివృద్ధి అంటేనే తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర రోడ్ల భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లిలో మంత్రి రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమంతో కూడిన అభివృద్ధి పాలన అందిస్తున్నామన్నారు. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా రూ.3 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. వైసీపీ నేతలు అవహేళన చేసినప్పటికి స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మెట్టుపల్లిలో టీడీపీ బూత్ ఇంచార్జీ పొన్నపాటి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో 816 పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉండగా 728 మందికి పంపిణి చేస్తున్నామని మిగిలిన వారికి త్వరలో పంపిణి చేస్తామన్నారు. 2014లో గ్రామంలో నాకు మెజార్టీ రాకపోయినప్పటికి దాదాపు రూ.61 లక్షలతో గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికల ఫలితాలకతీతంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉంది కాబట్టి ప్రజల్లో సైతం మార్పురావాలని అభివృద్ధి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందన్నారు. అరాచకశక్తులకు భయపడి ఎన్నాళ్లు బతుకుతాం అభివృద్ధికి అండగా నిలుద్దామన్నారు. గత ప్రభుత్వంలో పంచాయితీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వంలో 90 శాతం హామిలను నెరవేర్చడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వాలకు పట్టం కట్టాలని రెండేళ్ళల్లో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఎస్ఆర్‌బిసి ద్వారా స్థానికంగా సాగు, తాగునీరు అందిస్తున్న ఘనత టీడీపీదే అన్నారు. కీలకమైన ఆర్ అండ్ బి శాఖను తనకు కేటాయించడం బనగానపల్లె నియోజకవర్గానికి దక్కిన గుర్తింపుగా భావిస్తానన్నారు.

## ప్రజాఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

: మొదటి రోజే స్పందించాలని అధికారులకు ఆదేశం
: పీజీఆర్ఎస్ వినతులపై ఇన్చార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు, మే 04, ప్రభాతవార్త :**
ప్రజాసమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్-పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును మొదటి రోజే పరిశీలించి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా ఉండాలని, సమస్య పరిష్కారం సాధ్యం కాని పరిస్థితుల్లో కారణాలను వారికి పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ప్రజలకు అందే సేవల్లో పారదర్శకత, బాధ్యత పెరగాలంటే ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత ముఖ్యమని పేర్కొన్నారు. రీఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసుల శాతాన్ని గణనీయంగా తగ్గించి, పిటిషనర్ల సంతృప్తి శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య, సునీతతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు



**పాములపాడు, మే 4, ప్రభాతవార్తః**
పాములపాడు మండలం రుద్రవరం గ్రామ సమీపంలో ఉన్న జెరుషలేంశాల వద్ద జాతీయ రహదారి 340-సిపై కారు బోల్తాపడి ముగ్గురు గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు పగిడ్యాల మండల ం లక్ష్మాపురం గ్రామంలో అప్పరి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న హరికుమార్, తమ కూతురిని నీట్ పరీక్ష రాయించేందుకు విజయవాడకు భార్య కూతురితో కలిసి వెళ్లి పరీక్ష అనంతరం తిరిగి సొంతగ్రామానికి వస్తున్న సమయంలో పాములపాడు సమీపంలోని జెరుషలేం శాల వద్ద సోమవారం ఉదయం కారు అదుపుతప్పి బోల్తాపడడంతో ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# శవంతో రోడ్డుపై.. నిరసన ర్యాలీ ..!

: అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తత
: బలవంతంగా శవాన్ని తరలించిన వైనం



**కర్నూలు, మే 04, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలో వివాదాస్పదంగా మారిన సతీష్ ఆత్మహత్య కేసులో మరో అంశం హాట్ టాపిక్ గా మారింది. సతీష్ కుటుంబ సభ్యులు మెడికల్ కాలేజ్ నుంచి కలెక్టరేట్ వరకు స్ట్రక్చర్ పై శవంతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అయితే పోలీసులు సినీ ఫక్కీలో వారి నిరసనను అడ్డుకున్నారు. ర్యాలీగా వెళ్తున్న స్ట్రక్చర్ కు అడ్డుగా పోలీసు వాహనాన్ని ఆపి, ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అందులో నుంచి దిగిన పోలీసులు అక్కడి వారిపై చేయి చేసుకోవడమే కాక దుర్భాషలాడుతూ పోలీస్ జులుం ప్రదర్శించారు. తర్వాత బలవంతంగా శవాన్ని అంబులెన్స్ లోకి ఎక్కించారు. బాధితులు వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ.. అంబులెన్స్ ను అడ్డుకున్నారు. చివరకు కలెక్టరేట్ ముందున్న గాంధీ విగ్రహం వద్దకు అంబులెన్స్ చేరగానే అంబులెన్స్ పై ఎక్కి కూర్చున్న బాధితులు, కదిలేది లేదంటూ బిస్మించుకు కూర్చున్నారు. గట్టు తిలక్ ను అరెస్టు చేయాలని, లేదా ఇక్కడికి తీసుకురావాలని పట్టుబడుతూ నినాదాలు చేశారు. సతీష్ అతని ప్రియురాలు కలిసి ఉన్న ఫోటోలను ప్రదర్శిస్తూ ఈ విషయానికి ఏం న్యాయం చెబుతారంటూ పోలీసులను నిలదీశారు. ఇద్దరు ప్రేమించుకున్నారు. వారి మధ్య వివాదాన్ని మరింతగా రెచ్చగొట్టి పోలీసులకు సతీష్ ని అప్పగించిన గట్టు తిలక్ పై ఏం చర్యలు తీసుకుంటారు అని పోలీసులను నిలదీశారు. అయితే పోలీసులు వారిని అక్కడ నుంచి బలవంతంగా



పంపించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సుమారు గంటపాటు ట్రాఫిక్ జామ్ అయింది. తర్వాత ఇతర పోలీసు అధికారులు వారితో మాట్లాడి కచ్చితంగా న్యాయం చేస్తామని బాధితులను శాంతింపజేసి పంపించేశారు. మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు జరిగిన ఈ హైడ్రామ పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసుల వలన శాంతిభద్రతలకు విఘాతం కలగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో ఫోటోలను ప్రదర్శిస్తూ ఇద్దరు ప్రేమించుకుంటే ఒకరినే శిక్షించారన్నారు. కాగా తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని, విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడమే కాక.. కోర్టు ద్వారా పోరాడుతామన్నారు.




## చట్టం పరిదిలో విచారణ చేసి పరిస్కారం చూపుతాం

**నంద్యాల మే 4,ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చిన వినతులను చట్టం పరిదిలో విచారణ చేపట్టి పరిస్కారము చూపిస్తామని జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ చెప్పారు. సోమవారము బొమ్మల సత్రము వద్ద ఉన్న యస్‌పి బంగ్లాలో యస్‌పి గ్రీవెన్సు కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్బముగా అర్జిదారులతో అయన మాట్లాడుతూ మీరు ఇచ్చిన పిర్యాదును చట్టం పరిదిలో విచారణ చేపట్టి పరిస్కారం చూపిస్తామని చెప్పారు.



## గ్రీవెన్సు వ్యవస్థపై అసంతృప్తి..?

: 13మండలాల్లో ఒక్క పిర్యాదు కూడా లేకపోవడము ఏమిటి?
: అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ.



**నంద్యాల మే 4,ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రజా సంతృప్తిపెంపు సేవల మోరుగుదల సమయానుకూల పరిస్కారం లక్ష్యం అదికారులు పని చేయాలని 13మండలాల్లో పిర్యాదు రాక పోవడము ఏమిటని కలెక్టరు అదికారులను ప్రశ్నించారు. సోమవారము గ్రీవెన్సులో గతవారము 13మండలాల నుండి ఒక్క సమస్యల కూడా రాక పోవడముపైఅమె అసంతృప్తి వ్యం చేశారు. దీనిపై సంబందిత యంపిడిఓఉ తహశీలుదారులు మున్సుపల్ కమీషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరు డిఅర్‌ఓను అదేశించారు. ఈ నెల 7,8 తేదిల్లో జరిగే కలెక్టర్ల సమవేశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలఅదికారులుతమకు సంబందించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను తక్షణమే పూర్తి చేసి అన్‌లైనన లో అప్‌డేట్ చేయాలని అదేశించారు.

## బియాండ్ ఎస్‌ఎల్‌ఏకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

: పిజిఅర్‌యస్‌లో 272 దరఖాస్తులు



**నంద్యాల ,మే 4,ప్రభాతవార్తప్రతినిధి :**
ప్రజా సమస్యలను నిర్దిష్ట గడువు లోపే వేగంగా పరిస్కరించి బియాండ్ ఎస్‌ఎల్‌ఏకు వెళ్లకుండా చూడాలని జిల్లాకలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులను అదేశించారు. సోమవారము పిజిఅర్యస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరస్కార వేదికలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిఅర్‌ఓ రాంనాయక్ స్పెషల్ డిస్యూటికలెక్టరు ఉమామహేశ్వరి ఇతర జిల్లా అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ అదికారుల లాగిన్‌లో ఉన్న అర్జిలను వెంటనే పరిశీలించి పెండింగులేకుండా చర్యలు తీసుకోవాలనిసూచించారు. ప్రస్తుము 123 అరిన.లు రీఓపనన చేయకుండా ఉన్నాయని పేర్కొంఉ వాటిని తక్షణమే పరిస్కార దిశగా తీసుకోళ్లాలని అదేశించారు. జిల్లాఓ 280రీఓపన్ దరఖాస్తులు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అర్జిదారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిస్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల పరిదిలో రీఓపనకన అయిన కేసులను అత్యంత ప్రదాన్యతతో పరిస్కరించాలని అదేశించారు. ముఖ్యంగ రెవెన్యుసర్వే పంచాయతీరాజ్ శాఖలకుసంబందించిన కేసులు అదికముగా రీఓపన్ అవుతున్నాయని సంబందిత అదికారులు సమగ్రంగా పరిస్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

# కూటమిలో జెండా కుంపటి..చివరికి బిజెపిదే విజయం..!



**నందవరం, మే 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరం స్థానిక సహకార సొసైటి అవరణం నందు మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జెండా అవిష్కరించారు. ఈ అవిస్కరణకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ హాజరయ్యారు. ఈజెండా అవిష్కరణ కార్యక్రమం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి దేశాయ్ గురురాజారావు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. వారు మాటా ్లడుతూ కూటమిగా కలిసి నడుద్దామని చెప్పిన మాటలు కాగితాలకే పరిమితం అయ్యాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అధిపత్య ్యపోరే కనిపిస్తో ్తంది. మండలంలో మన ఊరు మనజెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి చేపట్టిన జెండా అవిష్కరణను కూటమిలోని తెలుగుదేశం పార్టీ నేతలే గత నెలలో అడ్డుకోవడం కలకలం రేపింది. కాషాయజెండాను ఎగురవేసేందు కు స్థలం నిర్ణయించి జెండా దిమ్మె నిర్మాణం చేపట్టారు. పునాది పనులు జరుగుతుండగానే స్థానిక టీడీపీ నేతలు పోలీసులు అక్కడికి చేరుకొని అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమిగా ఉన్నాం ఒకపార్టీ జెండా మాత్రమే ఇక్కడ ఎందుకు పెట్టాలి అందరం కలిసికట్టాలి లేదంటే వద్దు అంటూ పనులను అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉధృక్తతత నెలకొంది. తమ పార్టీ కార్యక్రమాన్ని అడు ్డకోవడంపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. కూటమి ధర్మం అంటే మా ఉనికినే వదుకోవాలా మా పార్టీ జెండాను మా కార్యకర్తలు ఎగురువేసుకునే హక్కు మాకు లేదా అంటూ నిలదీశారు. జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి చివరకు ఎక్కడైతే జెండా దిమ్మెను అడ్డుకున్నారో కూటమిలో జెండా కుంపటి మొదలైనప్పటికి చివరిలో అదేస్థలంలో జెండాను ఎగురవేసి బిజెపి విజయం సాధించింది. ఏ వస్తువువైన మనిషికి మర్యాదనైనా ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే సాధించాలో అంటూ భారత్‌మాతకి జై బిజెపి నినాదాలతో నందవరం మారుమోగింది. ఈకార్యక్రమంలో స్టే ్టట్ బోర్డు మెంబరు విట్టా రమేష్ అయ్యగారు, రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతి, జిల్లా మహిళా అధ్యక్షులు సుజాత, ఉపాధ్యక్షురాలు పద్మావతి, జిల్లా మహిళా కార్యదర్శి వీరమ్మ, జిల్లా సెక్రెటరీ జె సంగీత, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ రాంమోహన్, బిజెపి ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు దయాసాగర్, సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, కోటేకల్ రామాంజనేయులు, మండల అధ్యక్షులు కురువ బడేసాబ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ..పోలీసులు..ఆత్మహత్య..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కొన్ని సంవత్సరాల పాటు కలిసి ఉన్నారని.. అందుకు తగిన ఆధారాలు సతీష్ మొబైల్ ఫోన్లో ఉన్నాయని, ప్రేమ పేరుతో వారు కలిసి ఉన్న విషయాలను దృష్టిలో పెట్టుకొని వారికి వివాహం చేయాలి కానీ.. సతీష్ ను ఒక్కడిని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అంటున్నారు.

ఈ విషయంలో పోలీసులు మూడు రోజులపాటు స్టేషన్ కు పిలిపించారని బాధితుని తల్లి చెబుతోంది. కాగా పోలీసులు.. అందునా రాజకీయ ఒత్తిడితో చేస్తున్న విషయం కావడంతో పోలీసుల స్టైల్ లో మరింత ఘాటు పెరిగి ఉంటుందన్న వాదన కూడా వినిపిస్తోంది. సాధారణంగానే పోలీసులు భయపెట్టే విధంగా ప్రవర్తిస్తారు. ఈ విషయంలో రాజకీయ ఒత్తిడి కారణంగా మరింత తీవ్రస్థాయిలో సతీష్ ను బెదిరించారని.. ఆ బెదిరించడంలో ఏం జరిగిందనే విషయం చెప్పేందుకు బాధితుడు లేడని.. పోలీసులు చట్ట పరిధిలోని చేశామని చెప్పుకుంటారు. కావున అసలు విషయం బయటకు వచ్చే పరిస్థితి లేదు. అయితే పోలీసులు మృతుడి సెల్ఫోన్ తీసుకున్నారు. ఆ ఫోన్లో ఉన్న అభ్యంతరకర విషయాలను డిలీట్ చేశారు. అప్పటికి ఫోన్ ఇవ్వవచ్చు కానీ ఇవ్వకుండా వారం రోజులపాటు అమ్మాయి జోలికి వెళ్లకుంటే అప్పుడు మాత్రమే ఫోన్ ఇస్తామని బెదిరించారు. సాధారణంగా సెల్ఫోన్ తీసుకోవడం అంటే ఒక వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అని చెప్పవచ్చు. అందులో మృతుడికి సంబంధించి ప్రేమ వ్యవహారంతో పాటు కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర విషయాలు ఉంటాయి. వాటి గురించి పోలీసులు తెలుసుకోవడం చాలా మంది సహించరు. ఇక్కడ కూడా సతీష్ వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛను పోలీసులు ఒక విధంగా హరించారని చెప్పవచ్చు. అది తీవ్ర మనస్థాపానికి గురి చేస్తుంది. అదేవిధంగా పోలీసుల స్టైల్ హెచ్చరికలు కూడా కామన్ మెన్ ను మనస్థాపానికి గురిచేస్తాయి. అప్పటికే ప్రేమ వ్యవహారం విఫలం కావడంతో మనస్తాపంతో ఉన్న సతీష్.. పోలీసుల హెచ్చరికలకు మరింత కృంగిపోయాడని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని బాధిత కుటుంబ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ విషయంలో పోలీసులు తప్పుగా ప్రవర్తించారని వారు చెప్తున్నారు.

**బాధితుని పిలిపించారు..** అతని నుంచి హామీ పత్రం తీసుకోవడం లేదా అతని మొబైల్లో డేటా తీసివేయడం లాంటి చర్యలు మాత్రం తీసుకొని అతన్ని పంపేయాలి. లేని పక్షంలో ఎఫ్ఐఆర్ కట్టి జైలుకు పంపించాలి. అంతేగాని మూడు రోజులపాటు స్టేషన్ కు పిలిపించడం, పోలీస్ స్టైల్ లో అతన్ని విచారించడం, ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో తాము ప్రైవేట్ కంప్లైంట్ వేస్తామని పోలీసుల పైన, గట్టు తిలక్ పైన ప్రైవేట్ కంప్లైంట్ మేరకు ఫిర్యాదు చేస్తామని బాధితులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఓ వ్యక్తి ఆత్మహత్యకు అటు ప్రేమ వ్యవహారం.. ఇటు పోలీసుల విచారణ కారణమనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

**వివరణ.. :** సతీష్ ఆత్మహత్యపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ను వివరణ కోరగా.. సతీష్ కేవలం ప్రేమ విఫలం కావడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. తాము అమ్మాయి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతని పిలిపించి విచారించి హామీ పత్రం రాయించామన్నారు. అతని మొబైల్ ఫోన్ లో ఉన్న అభ్యంతరకర ఫోటోలను డిలీట్ చేశామని.. ఇంకా ఏమైనా హైడ్ లో ఉంటాయని ఉద్దేశంతో.. సైబర్ వింగ్ కు పంపించి ఫోన్ చెక్ చేయించేందుకు మాత్రమే తమ వద్ద ఉంచుకున్నామన్నారు. అయితే పోలీసులు వేధించారనడం అవాస్తమన్నారు. ఆత్మహత్యపై కేసు నమోదు చేశామని.. అతని సూసైడ్ నోట్ మేరకు గట్టు తిలక్ పేరును కూడా కేసులో నమోదు చేసే అవకాశం ఉందన్నారు.

## గీతం కాలేజీ కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలి



**హొళగుంద, మే 04, ప్రభాతవార్త;** అనంతపురం జిల్లాలో జర్నలిస్ట్‌ను కాళ్ల మొక్కించుకున్న గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషానాయర్‌ను కఠినంగా శిక్షించాలని ఎస్‌డీపీఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షుడు హమీద్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతపురం జిల్లాలో జరిగిన ఘోర సంఘటన సమాజాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. జర్నలిస్టు మనం పత్రిక విలేఖరి లక్ష్మీనారాయణ గీతం కాలేజీ గురించి పత్రికలో విరుద్ధంగా రాశారని, గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషష లాయర్ పత్రిక విలేఖరి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి దుండగులతో బెదిరించి తన కాళ్లను పట్టించుకోవడం జరిగిందన్నారు. వెంటనే దీనిపై విచారణ జరిపి గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషానాయర్‌ను చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కె.సలాం, ప్రధాన కార్యదర్శి ్ర అబ్దుల్ రహమాన్, కార్యదర్శి హఫీజ్, కోశాధికారి అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

– తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి



**హొళగుంద, మే 04, ప్రభాతవార్త;** ప్రజలకు అందుబాటులో ఉండి తనవంతుగా సేవలందిస్తానని తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని దళిత కాలనీలో కొలిమి మూర్తి గృహప్రవేశ కార్యక్రమానికి తెలుగు యువనేత, ప్రజా నాయకుడు, ఆలూరు తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అందరూ బాగుండాలని, అందరూ ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాత 104 వాహనాల వేలం



**కర్నూలు హాస్పిటల్, మే 4, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. వై. కామేశ్వర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 104 వాహనాల పరిస్థితి, వినియోగంపై సమీక్షించారు. జిల్లాలో పరిమితి దాటి నిరుపయోగంగా ఉన్న 20 పాత 104 వాహనాలను ఈనెల 15న ఉదయం 11 గంటలకు వేలం వేయాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. గుర్తింపు పొందిన వేలంపాట దారులు డబ్ల్యూ డబ్ల్యూ డాట్ కొనుగోలు డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్. వెబ్‌సైట్ ద్వారా కనీస రుసుము చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. అరుణ, 104 సర్వీస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంవీఐ శ్రీ కిషోర్, ఏపీ ఎస్ ఆర్ టి సి సి ఎం ఈ దిలేశ్వరరావు, అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీ సి.వి. రఘునాథ వర్మ, సర్వీస్ ఇంజనీర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థలు తప్పుదారి పట్టించే ప్రకటనలపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు సిటీ, మే 4, ప్రభాతవార్త:** విద్యను వ్యాపారంగా మారుస్తూ ప్రైవేటు విద్యాసంస్థలైన కేశవరెడ్డి మరియు వేసవి కాలంలో తరగతులను నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను చేపడుతున్న రిజోనెన్స్ స్కూల్స్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, బీసీ ఎస్సీ ఎస్టీ,మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్ ఆచారి, ఆంధ్రప్రదేశ్ బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎద్దుపెంట అంజి కలెక్టర్ కార్యాలయం లోని సునయనలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ను కలిసి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా మార్గంలో సమాజానికి విద్యను అందించాల్సి న వ్యక్తులు ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనర్జనే ధ్యేయంగా పెద్ద ఎత్తున ప్రచారాలను వివిధ మాధ్యమాల ద్వారా నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఫీజులుగా ప్రజలతో డబ్బులను వసూలు చేస్తున్నారని అలాగే పాఠశాల సిబ్బందిని తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తూ అడ్మిషన్లు తీసుకురావాలంటూ వీధివీధిలో కరపత్రాలతో మార్కెటింగ్ చేయిస్తూ అడ్మిషన్లు తీసుకురాలేని పక్షంలో వారి ఉద్యోగాలను తీసివేస్తామని బెదిరింపులకు దిగుతూ పెద్ద ఎత్తున నగరంలో హోర్డింగులను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ అడ్మిషన్ల రూపంలో ప్రజలపై ఆర్థికభారం పడేలా వ్యవహరిస్తూ అదే విద్యాలయంలోని పుస్తకాలు, నోట్ బుక్స్ తదితర వస్తువులను అమ్మకాలు జరుపుతూ,ఆర్టీఈ విద్యార్థులకు సపరేట్ గా క్లాసులు నిర్వహిస్తున్న కేశవరెడ్డి విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని అలాగే జిల్లాలో వేసవి కాలంలో సైతం తరగతుల నిర్వహణ చేపట్టి విద్యార్థుల బాల్యాన్ని చిదిమేస్తున్న రిజోనెన్స్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వారు జేసీ నూరుల్ ఖమర్ ను కోరారు అనంతరం డిఈవో సుధాకర్ ను కలిసి తక్షణమే పై విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాము,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కడివెళ్ల లో చర్చి ప్రారంభము

: ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి..



**ఎమ్మిగనూరు రూరల్, మే 4, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడివేళ్ల గ్రామములో చర్చి ప్రారంభించ డానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి స్వాగతం పలికి గజమాలతో చర్చి పెద్దలు ఘనంగా సత్కరించారు.. సోమ వారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ కడివేళ్ల గ్రామములో చర్చి ప్రారంభించడం సంతోషంగా ఉంది అని అలాగే దేవుని కృపతో ప్రతి కుటుంబం శాంతి, సంతోషాలతో ఉండాలని సమాజంలో ఐక్యత,పెంపొందాలని ఆకాంక్షించారు. విశ్వాసం మనుషులను మంచి మార్గంలో నడిపిస్తూ సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు అలాగే, చర్చి సంఘ సభ్యులు మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బివి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య ,మండల నాయకులు ,కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పేద మధ్య తరగతి దాహార్తితీర్చడానికి చలివేంద్రము



**నంద్యాల మున్సుపాల్టి, మే 4, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక ఇబ్బందుల, ఆరోగ్య సమస్యలు, కౌలు రైతుల కష్టాలు తీరుస్తున్న గోర్ల రాజేష్ బాటసారుల దాహార్థిని తీర్చదానిక చలివేంద్రముఏర్పాట్లు చేవామని అయన సలహాదారు నూరుబాష చెప్పారు. నంద్యాల పట్టణంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త గోర్ల రాజేష్ ఇటీవల ఎలాంటి లాభాపేక్ష లేకుండ పేద వాడిక కడుపు నిండి అన్నము పట్టడమే కాకుండా వారి అరోగ్య సమస్యలను తీర్చడానికి నెలకు రూ 2వేలు మందులు అందిస్తు నేడు బాటసారుల దాహార్తి తీర్చడానికిచలివేంద్రము ఏర్పాటు చేశారని సలహాదారులు చెప్పారు.

## ఫేయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**: 3375 మంది విద్యార్థుల ఉతీర్ణతే లక్ష్యం**

**నంద్యాల, మే 4, ప్రభాతవార్తప్రతినిధి :** పదవితరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్తులపై ప్రత్యేక దృష్టించి సారించి వారిలో ఆత్మవిశ్వాసము పెంపొందించి సప్లమెంటరీ పరీక్షలో ఉతీర్ణతే లక్ష్యంగా పని చేయాలని సంబందిత అదికారులకు కలెక్టరుఅ దేశాలు జారీ చేశారు. జిల్లా పదవ తరగతి పలితాలు రాష్ట్ర స్థాయిలోమెరుగ్గా ఉన్నప్పటికి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 3375 మంది విద్యార్థులు ఫెయిల్ కావడము అందోళనకరమని కలెక్టరు పేర్కొన్నారు. ముఖ్యంగా సైన్సు,గణిత,సబ్జెట్ఎక్కువ మంది ఫెయిల్ కావడము తెలుగులో కూడా విద్యార్థులు ఫెయిల్ కావడము గమర్హమని చెప్పారు. ఒకటి రెండు లేదా మూడు సబ్జెక్టుల్లో విఫలమైన విద్యార్థుల వివరాలను సవివరముగా విశ్లేశించి వారికి తగిన విదముగా ప్రత్యేక శ్రర్ద తీసుకోవాలని అదికారులను అదేశించారు. ఫెయిల్ అయిన 3375మంఇ ఉతీర్ణతే లక్ష్యగా పని చేయాలని సూచించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : పాస్ పుస్తకాలు పంపిణీ..



**ఆదోని, మే 4, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం విఆర్ఓ రంగమ్మ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల తము తీసుకుంటున్న పట్టాదారుపాస్ పుస్తకాలను వాటిలో ఉన్న భూమి యొక్క విస్తీర్ణము పేర్లు వివరాలను పూర్తిగా చూసుకొని ఏమైనా తప్పులు ఉంటే తమకు తెలియజేస్తే మళ్లీ సరిచేసిన తర్వాత వారి పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట పరమేష్. గ్రామస్తులు బీమా బళ్లారి చిన్న నరసప్ప దినేష్ ఆంజనేయ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా బచ్చు శరత్ చంద్ర కుమార్ నియామకం



**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బచ్చు శరత్ చంద్ర కుమార్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుకు, అలాగే సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కార్యదర్శిగా నియామకం పొందిన శరత్ చంద్ర కుమార్‌కు పలువురు బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫిజియోథెరపీపై అవగాహన..



**చాగలమర్రి, మే 4, ప్రభాతావార్త :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం ఫిజియోథెరపీపై చాగలమరి మండల సచివాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు, హైదరాబాద్ నిజాం ఇన్స్టిట్యూట్ ఫిజియోథెరపీ డాక్టర్లు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ రమేష్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియోపతి అల్లోపతి, తదితర మందుల ద్వారా కాకుండా తిరిగి కాలిక జబ్బులకు, నడుము నొప్పి వెన్నెముక నొప్పి, మోకాళ్ళ నొప్పులు, పక్షవాతం, మెడ నొప్పి నుంచి ఫిజియోథెరపీ ద్వారా ఉపశమనం పొందవచ్చని వారు తెలిపారు. ఎలక్ట్రిక్ హీట్ ప్యాడ్ ద్వారా నొప్పి ఉన్నచోట ఉంచినట్లయితే నొప్పులు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి రోడ్డులో.. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..!



**ఆలూరు, మే 4, ప్రభాతావార్త :** ఆలూరు మండల పరిధిలోని బళ్లారి రోడ్డులో కరెంట్ ఆఫీస్ ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. రోడ్డుపక్కన వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడి వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉండవచ్చని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు, ఆయన ఎవరు, ఎక్కడికి చెందినవారు అనే వివరాల కోసం దర్యాప్తు చేపట్టారు. ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ కారణంగా మృతి చెందిన అవకాశముందని అనుమానిస్తున్నప్పటికీ, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు, పరిసర ప్రాంతాల ప్రజల్లో ఎవరైనా మృతుడిని గుర్తిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

## కేరళలో కాంగ్రెస్ విజయం.. స్వీట్లు పంచుకున్న నాయకులు..



**మ్మిగనూరు టౌన్,మే 4,ప్రభాతవార్త:** ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మిగనూరులో కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఖాసిం వలి, నాయకులు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ, కేరళలో కాంగ్రెస్ కూటమి విజయంతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చినట్లు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ వైపు నిలుస్తున్నారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, భవిష్యత్ ఎన్నికల్లో ప్రజలకు మరింత చేరువ కావడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అలాగే అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 రోజుల ఉచిత అన్‌లైన్ యోగా తరగతులకు విస్తృత ప్రచారము



**నంద్యాల, మే 4, ప్రభాతవార్తప్రతినిధి :** అంతరాతీయ యోగా దినోత్స వ సందర్భమును పురస్కరించుకుని 100 రో.ల ఉయిత అన్‌లైన్ యోగా తరగతుల విస్తృత ప్రచారము చేపట్టాని జిల్లా కలెక్టఉఉ అదికారులను అదేశించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ భాతర ప్రభుత్వ అయుస్ మంత్రిత్వ శాఖ మరియు మోరార్జి దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ అఫ్ యోగా సంయుకత్ముఉగా నిర్వహిస్తున్న 100రోజుల ఉచిత అన్‌లైన్ తరగతులగురించి ప్రచారము చేయాలని సూచించారు. ప్రభుత్వ అదికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు మరియు సాదారణ ప్రజలకు ఈతరగతుల లింక్ విస్త్రృతంగా షేర్ చేసి ఎక్కువ మంది పాల్గొనేందుకు కృసి చేయాలని అదేశించారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామివార్లకు వైభవంగా పల్లకి సేవ



**బనగానపల్లె, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివారి దేవస్థానంలో సోమవారం పల్లకి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకిలో ప్రతిష్ఠించారు. అనంతరం నంది మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా, వైభవంగా పల్లకి సేవను నిర్వహించారు. తదనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోహీశ్వర రెడ్డి, పాతపాడు మాజీ సర్పంచ్ మహేశ్వరరెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాలలో బిజెపి పార్టీ ఘనవిజయం



**ఆత్మకూరు, మే 4, ప్రభాతవార్త :** సోమవారం దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బిజెపి జాతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బిజెపి కార్యాలయం ముందు బాణ సంచారం చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన మీద ప్రజలకు విశ్వాసం పెరిగిందని జాతీయ బిజెపి జనతా పార్టీ గెలుపు పై పట్టణంలో సంబరాలు చేసుకోవడం కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని అన్నారు స్వీట్లు పంచుకుంటూ టపాకాయలు కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బిజెపి మరింత బలపడే అవకాశం ఉందన్నారు. బిజెపి ఘన విజయానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరటి దిగుబడులకు ఆదరణ



**మహానంది, మే 4, ప్రభాతవార్త:** మహానంది అరటిపంట దిగుబడులకు మార్కెట్‌లో మంచి ఆదరణ ఉంటుందని క్వాలిటి కౌన్సిల్ అఫ్ ఇండియా ప్రాజెక్టు మేనేజర్ డా.ప్రియాంక సర్కార్, ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ డా.మూల ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మహానంది మండల బుక్కాపురం గ్రామంలో అరటి ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయం వద్ద క్వాలిటి కౌన్సిల్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండ్ గ్యాప్ పొలంబడి సర్టిఫికేషన్ అడిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ ఆఫీస్ అడిట్ నిర్వహించి ఇండ్‌గ్యాప్ ప్రమాణాల ప్రకారం పంటల రికార్డుల నిర్వహణ నాణ్యత నియంత్రణ వంటి అంశాలను పరిశీలించారు. అరటిపంట దిగుబడి ఎగమతి అవకాశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న డిమాండ్ అంశాల గురించి వర్ పొలాల్లో గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టిసెస్ గ్యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా రైతులకు అధిక అవకాశాలు లభిస్తాయన్నారు. పండ్ల పంటలకు గ్లోబల్ గ్యాప్ ప్రమాణాలకు సమానమైన నాణ్యతను సాధించడానికి బెంచ్‌మార్క్‌గా ఉపయోగించబడుతుందన్నారు. ఏపీఎస్ఓపీసీఏ వ్యవసాయశాఖ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తు పురుగుమందుల అవశేషాలు లేని సురక్షితమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఎఫ్‌పీవోలను డిజిటల్ ప్లాట్‌ఫారంలో చేర్చి మార్కెట్ లింకేజెషన్ మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈఅడిట్ కార్యక్రమం రైతులకు నూతన మార్కెట్ అవకాశాలు, ఎగుమతి మార్గాలు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రైతులకు సర్టిఫికేట్‌లు ఉంటే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, ఎఫ్‌పీవో డైరెక్టర్లు, చైర్మన్‌లు, ఆర్గానిక్ ఇన్‌స్పెక్టర్లు బి తరుణ్‌రెడ్డి, ఆర్‌వి సునీల్ కుమార్‌రెడ్డి విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ - రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ



**దేవనకొండ, మే 04, ప్రభాతవార్త;** రైతులసంక్షేమానికి కూటమిప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో 1250 రాజముద్రతో కూడిన రైతు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆమె పాల్గొని రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పాసుపుస్తకాలపై ఫోటోలుముద్రించి స్వార్థ రాజకీయాలకు దిగడం తీవ్రంగా ఖండించారు. రైతుల ఆస్తులు, వారి హక్కులపై కూడా వ్యక్తిగత ప్రచారం చేయడం పైశాచిక ఆనందం మాత్రమేనని, ఇది రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని మండి పడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతులకు న్యాయం జరిగేలా పలు సంస్కరణలు చేపట్టామని, రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు అందించడం ద్వారా రైతుల హక్కులను, గౌరవాన్ని పున:రుద్ధరించామని తెలిపారు. ఇకపై రైతుల పేరుతో ఎలాంటి రాజ కీయ లాభాలు పొందేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. దేవనకొండ మండలం లో సాగునీటి పారుదల, తాగునీటి సదుపాయాలు, రైతుల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిరైతు సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా కృషి చేస్తామన్నారు. వీఆర్వోలు సూర్యుడు, జాకీర్ పాల్గొన్నారు.

## శ్రీకాళీ ప్రసాద ఆశ్రీతాశ్రమంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



**నందికొట్కూరు, మే 4, ప్రభాతవార్త :** పట్టణ సమీపంలో పగిడ్యాల రోడ్డు నందు గల శ్రీకాళీ ప్రసాద ఆశ్రీతాశ్రమం నందు పల్లె ప్రియాంక సేవా సమితి సౌజన్యంతో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు మరియు ఉచిత వైద్య శిబిరమునకు ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.దివాకర్, నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఏ.శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు న్యాయ సేవా రంగాల ద్వారా జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. పల్లె ప్రియాంక సేవా సమితి నిర్వాహకులు అవసరమైన వారిని గుర్తించి వినికిడి పరికరాలు అంధించడం హర్షణీయమన్నారు. అనంతరం గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ విజయనగరం మరియు శ్రీశాంతరామ్ మెడికల్ కాలేజ్ నంద్యాల బృందం వారిచే ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు(పరీక్షలు) చేసి మందులు పంపిణి చేశారు. వైద్య బృందం డాక్టర్.చైతన్యరెడ్డి, డాక్టర్.పి.రాజా, డాక్టర్.శ్వేత, డాక్టర్.ప్రవీణ్, డా.జె.వి.సాయిరంగనాథ్, డా.కె.నిహారిక, పారా లీగల్ వాలెంటీర్లు శోభారాణి, హుస్సేన్‌వలి, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పగడిరాయి కొత్తూరులో దాహార్తి..

- చూద్దాం.. చేద్దాం అంటున్న అధికారులు



**తుగ్గలి, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పగడిరాయి కొత్తూరు గ్రామంలో తాగునీటి సమస్య జటిలమవుతోంది. గత కొన్ని నెలలుగా గ్రామస్తులు చుక్క నీటి కోసం అల్లాడిపోతున్నా అధికార యంత్రాంగంలో మాత్రం చలనం కలగడం లేదని అధికారుల నిర్లక్ష్యంపై గ్రామ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నీటి ఎద్దడిపై గ్రామస్తులు పలుమార్లు అధికారులను కలిసి సమస్యను విన్నవించిన పరిష్కారించకుండా చూద్దాం..చేద్దాం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయి లో సమస్యను పరిష్కారించేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారుల భాధ్యాతారాహిత్యం వల్ల తాము పనులు అన్ని వదుదులు కొని నీటి కోసం కిలో మీటరు మేర వెళ్లి నీటిని తెచ్చుకోవలసి వస్తోందని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి పగడిరాయి కొత్తూరు నీటి సమస్యను పరిష్కారించాలని లేని పక్షంలో ఖాళీ బిందెలతో మండల కార్యాలయాన్ని ముట్టడిస్తామని గ్రామస్తులు తెలిపారు.

## సబ్సిడిపై పశుగ్రాస విత్తనాలు

**నందికొట్కూరు, మే 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశుగ్రాసం కొరతని దృష్టిలో పెట్టుకొని పశుసంవర్ధ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడిపై పశుగ్రాస విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు నందికొట్కూరు ప్రాంతీయ పశువైద్య శాలసహాయ సంచాలకులు డాక్టర్.డి.వరప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు మల్టీ క్రాప్ జొన్న రకానికి చెందిన పశుగ్రాస విత్తనాలు నందికొట్కూరు, మిడుతూరు మండలాలకు కలిపి మొత్తం 950 కిలోలు అందుబాటులో ఉన్నాయని, వీటిని 5 కిలోల కిట్ రూ.115 ధరతో రైతులు అందజేయబడుతుందని, అలాగే మొక్కజొన్న విత్తనాలు మొత్తం 700 కిలోలు ఉన్నాయనివీటిని 5 కిలోల కిట్ రూ.85 ధరతో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు, కావున ఆసక్తి గల రైతులు వివరాల కోసం తమ సమీపంలోని పశువైద్య కేంద్రాన్ని సంప్రదించి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తెలిపారు.

## పత్తికొండలో పడకేసిన పారిశుద్ధం

: అదికారుల నిర్లక్ష్యంపై సిపిఐ ఆగ్రహం..

**పత్తికొండ, మే 4, ప్రభాతవార్త:** పట్టణంలో పారిశుద్ధం పూర్తిగా పడకేసిందని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు రోగాల బారినపడే ప్రమాదం ఉందని సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు 14 వ వార్డు శ్రీరామనగర్, ఆంజనేయ నగర్‌పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత కొన్ని రోజులుగా చెత్త సేకరణ జరగక పోవడంతో వీధులన్ని మురికి కూపంగా మారాయని కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడలేదని ఆయన మండిపడ్డారు. అధికారుల మాటలకే పరిమితమైన స్వర్ణాంద్ర, స్వచ్ఛాంద్ర ప్రకటనలకే పరిమితమయ్యాయని, కావున ఇప్పటికైన పంచాయితీ అధికారులు స్పంధించి వెంటనే పారిశద్దం పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం పట్ల హర్షం



**ఆస్పరి,మే 4,ప్రభాతవార్త:** ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించగా వెలువడిన ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడంతో బిజెపి మండల అధ్యక్షుడు నారాయణ, జిల్లా అధ్యక్షుడు పులి కరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. సోమ వారం వారు విలేకర్లతో మాట్లాడుతు బిజెపి పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి విజయడంకా మోగించిందన్నారు. నాయకులు వీరాంజనేయులు, వెంకటరాముడు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ అనిమల్ హాస్టల్ నిర్మాణానికి స్థలం చూపండి



**తుగ్గలి,మే 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) నిధులతో కమ్యూనిటీ అనిమల్ హాస్టల్‌మంజూరు అయిందని నిర్మాణానికి సంభధించి స్థలం చూపాలని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు కోరారు. సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రవి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు గ్రామంలోని సర్వే నెంబరు 470లో ఉన్న 50 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించాలని తెలిపారు. పశువుల సంరక్షణకు, పాడి రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనిమల్ అనిమల్ హాస్టల్ మంజూరు చేసిందన్నారు. భూమి కేటాయింపు ప్రక్రియ పూర్తి అయితే వెంటనే నిర్మాణ పనులు ప్రారంబమవుతాయన్నారు. కావున వెంటనే అధికారులు స్పంధించి స్థలాన్ని చూపించాలని కోరారు. మాజీ ఎంపిపి చంద్రన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కౌలురైతు గుర్తింపు కార్డులను పొందాలి



**హొళగుంద, మే 04, ప్రభాతవార్త;** అర్హులైన కౌలు రైతులందరూ కౌలురైతు గుర్తింపు కార్డులను పొందాలని హొళగుంద మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఆనంద్ లోకదళ్ అన్నారు. సోమవారం ఏఓ ఆధ్వర్యంలో హొళగుంద-4 రైతుసేవా కేంద్రంలో కౌలు రైతు గుర్తింపు కార్డులపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పొలం కౌలుకు తీసుకుని పంటలు సాగుచేసే రైతులు తప్పనిసరిగా కౌలురైతు కార్డులు నమోదు చేసుకుంటూనే ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ విత్తనాలు, ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధర, బీమా, నష్టపరిహారం తదితర ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతులు సీసీఆర్సీ కార్డుకు దరఖాస్తు చేసుకుంటే అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉంటుందన్నారు. పంటలు సాగుచేసి అకాల వర్షాల వల్ల కానీ, కరువు వల్ల కానీ నష్టపోతే పంట నష్టపరిహారం కౌలు రైతుకు అందుతుందన్నారు. సీసీఆర్సీ కార్డుకు 11 నెలలు కాలపరిమితి ఉంటుందని, తర్వాత రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్డు పొందేందుకు పొలం యజమాని ఒప్పంద పత్రం, పొలానికి సంబంధించిన సర్వే నంబర్, సెల్ నంబర్‌తో మీ దగ్గరలోని రైతుసేవా కేంద్రం లేదా మండల ఏఓను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, ఆర్ఎసకే సిబ్బంది శివకృష్ణ, రాజునాయక్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## వాణిజ్య వినియోగ గ్యాస్ ధరను తగ్గించాలి

**నంద్యాల హాస్పటల్, మే 4, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వాణిజ్య వినియోగ గ్యాస్ ధరను భారీగా పెంచడం ధుర్మార్గమైన చర్య అని వెంటనే తగ్గించాలని సి.పి.ఐ.పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు 50 సంవత్సరాలలో ఎన్నడు లేనంతగా వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా రూ.993 పెంచడం ధారుణమని, రాష్ట్ర వ్యాప్తంగా చిరు వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, రాబోయే రోజుల్లో గృహ అవసరాల సిలిండర్ ధర కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే 100 రోజుల్లో నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను తగ్గిస్తానని హామీ ఇచ్చి నేటికి 12 సంవత్సరాలు గడుస్తున్న నరేంద్ర మోడీ ధరల పెరుగుదలను అరికట్టలేక పోతున్నారన్నారు. కేంద్రం వెంటనే చిరువ్యాపారుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాలని ఆయన కోరారు.

## రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ



**మంత్రాలయం, మే 04, ప్రభాతవార్త;** మండల పరిధిలోని వగరూరు గ్రామ రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ అధికారులు సోమవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు రీ-సర్వే డీటీ సరస్వతి ఆధ్వర్యంలో ఈ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. డీటీ మాట్లాడుతూ గ్రామంలోని సుమారు 4 వేల ఎకరాల భూములను రీ-సర్వే చేశామన్నారు. ప్రభుత్వం 1245 పుస్తకాలను మంజూరు చేసిందన్నారు. కావునా రైతులు ప్రభుత్వం మంజూరు చేసిన పొలం పుస్తకాలను తప్పకుండా తీసుకోవాలని కోరారు. వీఆర్వోలు ప్రభాకర్, నాగేష్, గ్రామ సర్వేయర్‌లు శివ, మల్లికార్జునగౌడ్, శ్రీకాంత్, గ్రామసేవకులు అనిల్, యేసు, భీమ పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల బాధితులకు న్యాయం చేయండి

- ఏపీ జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ



**మంత్రాలయం, మే 04, ప్రభాతవార్త;** సౌలహళ్లి గ్రామంలో ప్రభుత్వం నుంచి తీసుకున్న ఇళ్ల పట్టాల బాధితులకు న్యాయం చేయాలని ఏపీ జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సౌలహళ్లి గ్రామ సర్వేనంబర్ 19/బీ1ఏలో 2.89 ఎకరాలను 1995లో ప్రభుత్వానికి అదే గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబం కొనుగోలు చేయగా, ప్రభుత్వం నుంచి బ్యాడ్జి నంబర్‌తో సహా ఆర్థిక సాయం కూడా అందించారన్నారు. ఈ భూమిని గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన దళితులకు దాదాపు 50 మందికి పైగా ప్రభుత్వం నుంచి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి కొనుగోలు చేసిన భూ యజమాని అక్రమంగా మా భూమి మాదని హైకోర్టులో పిటీషన్ వేసి ఎలాంటి కోర్టు ఉత్తర్వులు లేకున్నా ఈ భూమిలోకి ఎవరూ వెళ్లకూడదని 145 సెక్షన్ స్థానిక తహసీల్దార్‌అమలు చేసినప్పటికీ దౌర్జన్యంగా ప్రభుత్వానికి కొనుగోలు చేసిన భూ యజమాని సాగుచేస్తూ చట్టాన్ని ధిక్కరిస్తూ ఉన్నారన్నారు. నేడు ప్రభుత్వం నుంచి ఈ స్థలంలో ఇళ్ల పట్టాలు పొందిన దళిత బాధితులు నుంచి తహసీల్దార్‌కు అర్జీ అందించామన్నారు సౌలహళ్లి గ్రామంలో మాదిగ కులానికి చెందిన 50 మంది ఇళ్ల పట్టాల లబ్ధిదారులను నివాసం ఏర్పాటు చేయనివ్వకుండా దౌర్జన్యంగా అదే మాదిగ కులానికి చెందిన ఒక కుటుంబం అడ్డుకుంటుందన్నారు. ఈ ఇళ్ల పట్టాలు వివాదంపై హైకోర్టుకు ఇరువురు వెళ్లడంతో హైకోర్టు వారు ఎవిక్షన్ ఆర్డర్ రద్దు చేయడంతో స్థానిక తహసీల్దార్ వారు ఎవిక్షన్ ఆర్డర్ కౌంటర్ వేయడం కాదు ఆర్డర్‌తో పాటు కారణాలు కూడా చూపించాలని హైకోర్టు రద్దు చేయడం జరిగిందన్నారు. కాబట్టి వెంటనే ఈ భూమిని పున: పరిశీలించి సౌలహళ్లి ఇళ్ల పట్టాల బాధితులకు అనుకూలంగా ఆర్డర్‌తో పాటు కారణాలు చూపించి హైకోర్టుకు త్వరగా కౌంటర్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాటి అనిల్‌కుమార్ మాదిగ, జైభీమ్ ఎమ్మార్పీఎస్ సౌలహళ్లి గ్రామ నాయకులు దేవదాసు, ఏసేపు, జోజప్ప, పౌలయ్య, యేసయ్య, జేమ్స్, ఇళ్ల పట్టాల బాధితులు పాల్గొన్నారు.

## హేమావతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**దేవనకొండ, మే 4, ప్రభాతవార్త;** అనారోగ్యంతో మృతిచెందిన అంగన్‌వాడీ టీచర్ హైమావతి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కరివేముల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న హైమావతి (38) ఈనెల 2వ తేదీన అంగన్‌వాడీ సెంటర్‌లో తీవ్ర అస్వస్థతకు గురైందన్నారు. కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, ఆదివారం రాత్రి 3 గంటల సమయంలో చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందారన్నారు. మృతిచెందిన హైమావతికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఐసీడీఎస్ అధికారులు మట్టి ఖర్చులకు తక్షణ సాయం రూ.15 వేలు అందించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అంగన్‌వాడీలపై ప్రభుత్వం పనిభారం తగ్గించాలన్నారు. అధికారుల వేధింపులు ఆపాలన్నారు. అధికారులు పెట్టే వివిధ ఇబ్బందుల వల్ల మానసిక ఒత్తిడికి గురై పనిభారం తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని ఆరోపించారు. తక్షణమే హైమావతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైమావతి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌కు రాజకీయ గ్రహణం



**ఆస్పరి,మే 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో ప్రజలు తీగునీటి సమస్యను తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ రాజకీయ వివాదాల నడుమ నిలిచిపోయింది. సుమారు 3500 మందికి పైగా జనాభా ఉన్న గ్రామంలో శుద్ధమైన తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ప్రారంభానికి సిద్ధమైన ప్లాంట్‌ను అధికారులే తాళం వేసి మూసివేయడం సంచలనంగా మారింది. గ్రామంలో నల్లరేగడి భూముల కారణంగా బోర్లలో ఉప్పునీరు మాత్రమే వస్తుండడంతో తాగగునీటి సమస్య తీవ్రంగా ఉంది. భాపురం రిజర్వాయర్ నుంచి సరౌఐనా నీటి సరఫరా లేక పోవడంతో ప్రజలు మరింత కష్టాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరైడ సమస్యను అరికట్టేందుకు అప్పటి ఎంపి బుట్టా రేణు మంజూరు చేసిన ఫిల్టర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయినా కనెక్షన్ లేక పోవడంతో వినియోగంలోకి రాలేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి ఆలూరు తాలుకా టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్, ఎంపి బస్తిపాటి నాగరాజు సహాకారంతో స్తానిక నేత మధుచౌదరి ప్రజల దాహం తీర్చాలన్న ఉద్దేశ్యంతో గ్రామంలో బోరు వేయించడం జరిగింది. 2/50 ఇంచు నీరు పడడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఆలూరు తాలుకా టిడిపి నూతన ఇన్‌చార్జ్‌గా వైకుంఠం జ్యోతిని అధిష్టానం నియమించింది. దీంతో గ్రామంలో టిడిపి నాయకులు రెండు వర్గాలుగా విడిపోయారు. గ్రామంలో ప్రజలు తీగునీటి కోసం గతంలో నిలిచిపోయిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించాలని స్తానిక టిడిపి నాయకుల దృష్టికి తీసుకుపోయారు. ఎం,పి,బస్తిపాటి నాగరాజు, మాజీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ వర్గానికి చెందిన స్తానిక టిడిపి నేత మధుచౌదరి స్పంధించి సొంత ఖర్చులతో పైపులైన్ వేసి ప్లాంట్‌ను ప్రారంభించేందుకు సిద్ధం చేశారు. అయితే అధికార పార్టీలో వర్గపోరు ఈ మంచి పనికి అడ్డుగా మారింది. ఇన్‌చార్జ్ మార్పుల తరువాత గ్రామంలో రెండు వర్గాలుగా ఏర్పడి ఆధిపత్య పోరు పెరిగింది. ఒక వర్గానికి క్రెడిట్ వెళ్ళకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో మరో వర్గం అధికారులను ఒత్తిడి తెచ్చి ప్రారంభోత్సవాన్ని నిలిపివేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం అధికారులు, పోలీసులు గ్రామానికి చేరుకొని ప్లాంట్‌కు నోటీసులు అంటించి తాళం వేయడం ఉద్రిక్తలకు దారితీసింది. గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో మా దాహం తీర్చడం కన్న మీ రాజకీయాలే ముఖ్యమా ,? అని అంటూ ప్రశ్నిస్తున్నారు. మంచి పనులను అడ్డుకుంటున్న నాయకులకు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నారు. అధికారులు స్పంధించి త్వరలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రస్థాయిలో ఉంటాయని గ్రామస్తులు తెలిపారు.

## బిజేపి ప్రభంజనము నంద్యాల సంబరాలు



**నంద్యాల టౌన్, మే 4, ప్రభాతవార్త :** మూడు రాష్ట్రాల్లో బిజేపి ప్రభంజనము సృష్టించ అదికారము చేపట్టడముతో నంద్యాల బిజేపి పార్టి సంభరాలు చేసుకుంది. సోమవారము వెల్లడి అయిన ఎన్నికల పలితాల్లో అస్సాం పాండుచేరితో పాటు పశ్చిమబెంగాల్‌కూడ అదికారము చేపట్టడముతో నంద్యాల పట్టణంలోని బిజేపి కార్యకర్తలు బాణా సంచా పేల్చుతూ నంద్యాల అద్యక్షుడుని అబిరుచి మదు ఇంటికి ఊరేగింపుగా వెళ్ల అయనకు మిఠాయిలను తినిపించారు. ఈసందర్భము అబిరుచి మదు మాట్లాడుతూ బిజేపి ప్రభంజనము ఇక ఎవరూ అపలేరని చెప్పారు.

## వేసవిలో మంచినీరు అందించడం ఎంతో భాగ్యం

: ఎస్ఐ రమేష్‌రెడ్డి.. : హేమశ్రీ ట్యూషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..



**కోసిగి, మే 4, ప్రభాతవార్త :** దాహం వేసినప్పుడు కాస్తా మంచినీరు దొరికితే అదే మహా భాగ్యమని కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి అనా న్నరు..సోమవారం కోసిగిలోని హేమశ్రీ ట్యూషన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో చలివేంద్రను ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రారంభించారు..హేమశ్రీ ట్యూషన్ నిర్వహకులు కోడి రాజేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంను ప్రారంభించి అందరికి మంచినీరు అందించారు.. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్నాయని దీంతో ఎక్కువగా దప్పిక అవుతోందని, ఇక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా ప్రతి ప్రయాణికుడు దాహం తీర్చుకోవడం జరుగుతుందన్నారు.. ఈలాంటి ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో హర్షనీయమన్నారు..కోసిగి గ్రామంలో చలివేంద్రాలు కనిపించడం లేదని, ముఖ్యంగా బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులు తాగునీరు కోసం ఎంతో శ్రమ పడాల్సి వస్తున్న తరుణంలో ఈ హేమశ్రీ వారు ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సి ఉంటుందన్నారు.. అనంతరం అక్కడికి వచ్చిన ఆదర్శ రైతు సీపీ.ఈరన్నకు మంచినీరు అందించారు.. హేమశ్రీ నిర్వహకులు కోడి హరిష్,మాజీ కంట్రోలర్ కోడి నాగరాజు, విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొనా న్నరు.

## ఆదోనిని జిల్లాగా ప్రకటించేంతవరకు ఉద్యమిస్తాం..

- ఆదోని జేఏసీ నాయకులు





**ఆదోనిలీగల్, మే 04, ప్రభాతవార్త;** ఆదోనిని జిల్లాగా ప్రకటించేంతవరకు ఉద్యమిస్తామని ఆదోని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 170వ రోజు రిలే నిరాహార దీక్ష అంశాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారుల చేత కూటమి ప్రభుత్వానికి అందజేయాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు తహసీల్దార్, ఆదోని సబ్‌కలెక్టర్‌కు సోమవారం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని మరియు నాలుగు నియోజకవర్గాల ప్రజలు, నాయకులు సమిష్టి కృషితో ముందుకొచ్చి ఆదోని జిల్లా సాధనలో భాగస్వాములు కావాలని జేఏసీ ద్వారా మీడియా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. 170వ రోజు రిలే నిరాహార దీక్షలో మేము సైతం అంటూ గ్లోబల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వీరప్ప అడ్వకేట్, పెద్ద ఈరన్న, యువరాజు, అర్జున్‌రాజ్, చిన్న ఈరన్న ఆర్మీ దీక్షలో కూర్చొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పగడాల కోదండ, వై.పి.నాగరాజు, బండారి హనుమంతు, జిల్లా జేఏసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుమ్మల బాలస్వామి, దాసరి గోవిందరాజులు, సుభాష్‌చంద్రబోస్, ఐఎఫ్‌టీయూ నాయకులు కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం



**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:** అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో నగరంలోని నంద్యాల రోడ్డు మెగాసరి ఫంక్షన్ హాల్ నందు సోమవారం మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయిన చిరంజీవి యూత్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు చింతా సురేష్ బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెగాస్టార్ చిరంజీవి చూపిన దారిలో సేవాస్ఫూర్తిలో నిమగ్నమై ముందుకు వెళ్లాలని రక్తదానాలు, అవయవదానాలు ఇంకా మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజాసేవలో భాగం కావాలని కోరారు. అనంతరం సీనియర్ మెగా అభిమానులకు వారు శాలువకప్పి మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో మెగా అభిమానులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, మల్లప్ప, శివయ్య, లక్కి టూ బుజ్జి, రాబర్ట్ అశోక్, కొండల్, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వేదిక



**రుద్రవరం, మే 4, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతిసోమవారం పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. ఈసందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారవేదిక మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతిసోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్నిశాఖల అధికారులతో నిర్వహిస్తామన్నారు. ప్రజలు తప్పనిసరిగా వారి సమస్యలపై ఈప్రజా సమస్యల పరిష్కారవేదికలో అర్జీలు సమర్పిస్తే అయాశాఖలకు చెందిన అధికారులు వారి సమస్యలను పరిష్కారిస్తామన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ

: ప్రభాతవార్తకు స్పందన



**రుద్రవరం, మే 4, ప్రబాతవార్త:** ఈనెల 2వ తేది ప్రభాతవార్త వెలువడిన వృధాగా పారుతున్న నీరు, పనిచేయని తూము షట్టర్ అనే వార్తకు స్పందించిన ఇరిగేషన్ ఏఈ రఘురాం పరిశీలించారు. ఆయన మాట్లా డుతూ రుద్రవరం మండల కేంద్ర సమీపంలోని రంగారెడ్డి చెరువుకు గండిపడిన విషయం విధితమే కానీ ఇప్పుడు గండిపడిన ప్రదేశాన్ని మర మ్మత్తులు చేయాలంటే చెరువులో నీరు నిండుగా ఉందని మరమ్మత్తులు చేయడానికి వీలుకాదని చెరువులో నీటి సామార్థ్యం తగ్గిన తరువాత పూర్తిగా మరమ్మత్తు పనులు చేపడతామని ఆయన అన్నారు. ఈచెరువు మరమ్మత్తు పనులకు గతంలో రూ.4 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ఆ నిధులు అలాగే ఉన్నాయని నీటిమట్టం తగ్గిన తరువాత ఆ నిధులతో రైతులకు ఇబ్బందులు లేకుండా పనులు చేపడతామనా న్నరు.

## పట్టాదారు పాసుబుక్కుల పంపిణి



**కొత్తపల్లి, మే 4, ప్రభాతవార్త:** మండల కేంద్రం కొత్తపల్లి గ్రామంలో భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి పంపిణి చేశారు. సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, జడ్పీటీసీ సభ్యులు సోముల సుధాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి చేతుల మీదుగా సోమవారం భూ యజమానులకు అందించారు. ఈసందర్భంగా తహశీల్దార్ ఉమారాణి మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేలోని తప్పులను సరిచేసి రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను భూ యజమానులకు పంపిణి చేస్తున్నామన్నారు. భూ యజమాన్య హక్కులకు సంబంధించి రైతుల్లో ఉన్న సందేహాలను తొలగించే లక్ష్యంతో నూతన పట్టాదారు పాసుబుక్కుల రూపకల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రైతుల నుంచి ఈకెవైసీ ప్రక్రియ పూర్తిచేసి తప్పులు లేవని నిర్ధారించుకున్న తరువాతే పాసుపుస్తకాల ముద్రణకు పంపామన్నారు. కొత్తపల్లిలో 979 పాసుపుస్తకాలు పంపిణి చేసినట్లు తెలిపారు. విఆర్వో ఆశోక్‌కుమార్, గ్రామ నాయకులు మోహన్‌యాదవ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్రహ్మణ వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయండి



**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త:** ఈనెల 10వ తేది జరిగే రాష్ట్రస్థాయి బ్రహ్మణ వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయాలని బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 10వ తేది రాయలసీమ బ్రహ్మణ ఐక్యవేదిక కర్నూలు, నంద్యాల జిల్లాల బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నంద్యాల చెక్‌పోస్టు వద్ద ఉన్న వి కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటలకు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడ ఉంటుందని రాష్ట్ర బ్రహ్మణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. బ్రహ్మణ నాయకులు శ్రీకాళి ప్రసాద్, హనుమంతరావు, రామరావు, పాల్గొనా న్నరు.

## బిజెపి గెలుపుపై సంబరాలు



**పాములపాడు, మే 4, ప్రభాతవార్త:** ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, పుద్దుచ్చెరి రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించడంపై పాములపాడు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళిమోహన్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లో ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధిని చూసి ఆ రాష్ట్ర ప్రజలు బిజెపికి ఘనవిజయం అందించారని రానున్న రోజుల్లో బిజెపి ఘన విజయాలు సాధిస్తుందని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పశ్చిమబెంగాల్, అస్సాం, పుద్దుచ్చెరి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# టపాకాయల సంబరాలు.. పరుపుల దుకాణం అగ్నికి ఆహుతి

**నంద్యాల, మే 4 ప్రభాతవార్త ప్రతినిధి :** పద్మావతి నగర్‌లో నిర్లక్ష్యంగా నిర్వహించిన టపాకాయల సంబరాలు ఓ పేద వ్యాపారిని కష్టాల్లోకి నెట్టాయి. ఓ కళాశాల, ఓ హోటల్ యాజమాన్యాల నిర్లక్ష్యంతో సుమారు రూ.25 లక్షల విలువ చేసే పరుపుల దుకాణం అగ్నికి ఆహుతైంది. వివరాల్లోకి వెళితే.. పద్మావతి నగర్‌లో గత కొన్నేళ్లుగా ఒక పరుపుల దుకాణం నడుస్తోంది. ఆ దుకాణం సమీపంలో ఇటీవల ఒక ప్రైవేట్ కళాశాల, ఎదురుగా ఒక హోటల్ ప్రారంభమయ్యాయి. గత రాత్రి ఆ కళాశాల, హోటల్ వద్ద ఏదో వేడుకల సందర్భంగా భారీగా టపాకాయలు కాల్చారు. ముందుగా దుకాణ యజమాని అక్కడ టపాకాయలు కాల్చవద్దని, తన దుకాణానికి ప్రమాదం ఉంటుందని వేడుకున్నప్పటికీ,



నిర్వాహకులు పట్టించుకోలేదని సమాచారం. టపాకాయల నుంచి ఎగిసిన నిప్పురవ్వలు పరుపుల దుకాణంపై పడటంతో క్షణాల్లో మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకునేలోపే భారీ నష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో పత్తి, దూది, పరుపులు, వాటికి సంబంధించిన వస్త్రాలు తదితర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. మొత్తం నష్టం రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల మధ్య ఉంటుందని బాధితుడు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు కళాశాల, హోటల్ యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమని బాధితుడు ఆరోపిస్తూ, తగిన న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు. ఘటన విషయం తెలుసుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఘటనాస్థలాన్ని సందర్శించి బాధితుడిని పరామర్శించారు. బాధితుడికి న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# శక్తి యాప్‌తో.. మహిళలకు భద్రత

**: హెడ్ కానిస్టేబుల్ నూర్ అహ్మద్**
**ఆత్మకూరు మే 4 ప్రభాతవార్త**

సోమవారం పట్టణంలోని మెక్మో కార్యాలయంలో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ ఆత్మకూరు డి.ఎస్.పి. ఆర్. రామాంజీ నాయక్ ఆదేశాల మేరకు మెప్మా సూపర్వైజర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ 10 వ సచివాలయ సువర్ణ తో పొదుపు సంఘాల లీడర్లతో సభ్యులతో కలిసి శక్తీ యాప్ పై అవగాహన కల్పించారు అక్కడ ఉన్న వారికి శక్తి యాప్ యొక్క ఉపయోగాల గురించి తెలిపి శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 ను అత్యవసరంగా పోలీస్ సహాయం అవసరమైనప్పుడు ఈ యాప్ ద్వారా సమాచారం ఇవ్వడం ఎలాగో తెలుపుతూ , ఈ యాప్ లోని ఎస్ ఓ ఎస్. బటన్ దాని ప్రాముఖ్యత గూర్చి కూడా తెలియజేయడం అయినది. ఎవరైనా 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లిళ్లు చేస్తుంటే డయల్ 1098 కి గాని లేక 112 గానీ ఫోన్ చేసి చెప్పాలని మీ సెల్ ఫోన్ కు వచ్చిన అనవసర ఫోన్ కాల్స్ లను, లింకులను ఓపెన్ చేయవద్దని అటువంటి వాటిని మీ తప్పిదం వల్ల ఓపెన్ చేస్తే మీ యొక్క బ్యాంక్ అకౌంట్ హ్యాక్ చేసి సైబర్ నేరగాళ్లు అందులోని డబ్బును దోచేస్తున్నారని తెలిపి అటువంటి వాటికి ఎవరైనా మోసపోయినట్లయితే డయల్ 1930 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చు




తెలియజేశారు అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు ఎమర్జెన్సీ కాల్ నంబర్స్ అయిన 112,100 గల నంబర్లకు ఫోన్ చేస్తే పోలీస్ శాఖ వెంటనే స్పందిస్తుందని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మెక్మో మహిళలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# నేడు కొలిమిగుండ్ల మండలంలో మంత్రి బీసీ సుడిగాలి పర్యటన

**కొలిమిగుండ్ల, మే 4, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండలంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపారు. ఉదయం 6 గంటలకు హనుమంతుగుండం గ్రామంలో జలధార జలహారతి కార్య క్రమం అనంతరం 7.30 బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద ఆర్వోప్లాంట్‌కు స్థల పరిశీలన, 8 గంటలకు దొర్విమాన్‌పల్లె గ్రామంలో ఆర్వోప్లాంట్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 8.30 గంటలకు మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో ఆర్వోపా ్లంట్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవ కార యక్రమంలో పాల్గొంటారు. ఈకార్యక్రమాలకు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన కూటిమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి కోరారు.

# గోనెగండ్లలో మెరుగైన వైద్య సేవల కోసం చర్యలు

**: డాక్టర్ ముందస్తు సంతకం పై విచారణ**
**: నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామన్న సత్యవతి**



**గోనెగండ్ల, మే 4, ప్రభాతవార్త :**

గోనెగండ్ల లోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డి ఎం అండ్ హెచ్ ఓ సత్యవతి తెలిపారు. జిల్లా ఉన్నతా అధికారుల సమాచారం తెలుసుకొని వైద్యరాలు ముందస్తు సంతకం పై విచారణ చేసి నివేదిక తయారు చేసి పంపాలని ఆదోని డి ఎం అండ్ హెచ్ ఓ సత్యవతిని గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి సోమవారం పంపారు. దీంతో ఆమె గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని అటెండ్ న్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆస్పత్రిలో మిగతా వైద్యులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం చేయవలసిన సంతకం శనివారం చేయడం తప్పు కిందికే వస్తుందన్నారు. వైద్యురాలతో మాట్లాడి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని వారు నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే ప్రతిరోజు డాక్టర్లు ఎంత మంది హాజరు అవుతున్నారు. ఎంతమంది రోగులు ఓపికి వస్తున్నారని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఇకనుంచి గోనెగండ్ల ఆసుపత్రి రోగుల కు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# మే నెలంతా విద్యార్థులకు స్పోర్ట్స్‌సమ్మర్ కొచింగ్ క్యాంపులు




**నంద్యాల ,మే 4, ప్రభాతవార్తప్రతినిధి :**

జిల్లాలోని విద్యార్థులో క్రీడా ప్రతిభను వెలికి తీయడముతో పాటు శారీరక దారుఢ్యాన్నిఇ పెంపొందించడముతో పాటు మే 1వ తేది నుండి 31వరకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు 2026 నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి తెలిపారు. జ సెఓమవారము పిజిఅర్యస్ మాల్లో సమ్మర్ కోచింగ్ క్యాంపు పోస్టర్‌ను అమె అవిస్కరించారు. ఈసందర్బముగా మాట్లాడుతూ 8వ తేది నుండి 16 సంవత్సరాల మద్య వయస్సుగల విద్యార్థులకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగము చేసుకుని తమలోని ప్రతిభను అబివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# రూ.20 వేలు విరాళం అందించిన ఎమ్మెల్యే

**హొళగుంద, మే 04, ప్రభాతవార్త;**

మండలంలోని పెద్దగొనేహాల్ గ్రామంలోని శ్రీ గంగమ్మ అవ్వ గోపురానికి పేయింటింగ్ వేయడానికి రూ.20 వేలను ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అందించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విరాళాన్ని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# పట్టణంలో రాజకీయ వాతావరణాన్ని కాసేపు కుదిపేసిన ఆడియో వివాదం..!

**ఆదోని క్రైమ్, మే 4 ప్రభాతవార్త:**

వైసీపీ యువ నేత మనోజ్ రెడ్డిపై ప్రచారంలోకి వచ్చిన ఆడియో ఆరోపణలను బాధితుడు గంగాధర్ ఖండించారు. ఆ ఆడియో తాజాది కాదని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా టీడీపీ నాయకుడు ఉమ్మి సలీం విడుదల చేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ల చేత మోసపోయిన తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చొరవతో న్యాయం జరిగిందని గంగాధర్ తెలిపారు. జగనన్న కాలనీ భూముల వ్యవహారంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే సమస్య



పరిష్కారమైందని, అనవసరంగా వివాదాన్ని రగిలించవద్దని కోరారు. బాధితుల వివరాల ప్రకారం, తమ 12 ఎకరాల భూమిని పాలన్న అనే వ్యక్తికి ఆరు నెలల అగ్రిమెంట్‌పై ఇచ్చినప్పటికీ, ఏడాది గడిచినా స్పందన రాకపోవడంతో ప్రభుత్వం జగనన్న కాలనీ కోసం భూమిని స్వాధీనం చేసుకుని పరిహారాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేసింది. ఇదే సమయంలో మధ్యవర్తులైన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు డబ్బులు వసూలు చేసి మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై బాధితులు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా, విషయం తెలుసుకున్న సాయి ప్రసాద్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని బ్రోకర్ల ద్వారా తీసుకున్న డబ్బులను తిరిగి ఇప్పించి బాధితులకు న్యాయం చేశారు. ఈ వ్యవహారంలో సాయి ప్రసాద్ రెడ్డి, మనోజ్ రెడ్డిలకు ఎలాంటి సంబంధం లేదని బాధితులు మరోసారి స్పష్టం చేశారు.

# చెంచు గిరిజనులకు ఉచితంగా లైసెన్సులు పంపిణీ

- : ప్రమాదాలను నివారించే విధంగా ప్రత్యేక చొరవ.
- : నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెంచు యువకులకు ఉచిత లైసెన్సులు పంపిణీ.
- : ఆత్మకూరు రవాణా శాఖ అధికారి ఏ. సత్యనారాయణ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు.

**ఆత్మకూరు మే 4 ప్రభాతవార్త.**

మానవ జీవితంలో ఎంతోమంది మృతితో ప్రాణాలు కోసం పోరాటం చేసి కళ్ళముందని ప్రాణాలను వివిధ ప్రమాదాలలో కోల్పోతున్నారు. అనాగరికత కు దూరంగా ఉంటున్న చెంచు గిరిజన్లో లైసెన్సు లు లేవనే విషయాన్ని గుర్తించిన అధికారి నేడు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉచితంగా చెంచు గిరిజనులకు లైసెన్సులు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆపదలో ఉన్న వారికి తోచినంత ఆర్థిక సహాయం చట్టాలను అనుగుణంగా అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించే విధంగా అధికారి చేస్తున్న సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం. నంద్యాల జిల్లా ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్ ఇన్స్పెక్టర్ ఏ సత్యనారాయణ రెడ్డి విధి నిర్వహణలో ఎక్కడే కూడా ఆలసత్వం వహించకుండా ఆటో డ్రైవర్లకు వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ లైసెన్స్ లేని ప్రతి వాహనదారునికి లైసెన్సులు వాహనాలకు సంబంధించిన భీమా ఇన్సూరెన్స్ తో పాటు ఇతర పత్రాలను అందుబాటులో ఉంచుకునే విధంగా వాహనదారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విధి నిర్వహణలో ముందుకు వెళుతున్నారు ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రతి వాహనం డ్రైవర్ కు మధ్యాహ్నం భోజనాన్ని తయారుచేసి స్వయంగా అధికారే వడ్డించడం ఎంతో పుణ్య కార్యక్రమాన్ని చెప్పవచ్చు. మానవతా దృక్పథంతో ఆకలి తీర్చే అధికారి అందరికీ అధికారులకు ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతూ ఎన్నో కుటుంబాలు చీకటి జీవితాలుగా అనుభవిస్తున్న ఆ కష్టసుఖాలను దృష్టిలో ఉంచుకొని




నల్లమల లో నివసించే చెంచు గిరిజనులకు ప్రతి యువతీ యువకులకు వాహనదారులకు ఉచితంగా లైసెన్సు లు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు నేడు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెంచు గిరిజనులకు ఉచితంగా లైసెన్సుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమయ్యారు

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి: రైతు సంఘం వినతి

**బనగానపల్లె, మే 4 ప్రభాతవార్త:**

మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ రాజీవ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు సిపిఐ మండల కార్యదర్శి శివయ్యలు మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్‌లో సుమారు 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసినట్లు వారు తెలిపారు. మార్చి చివరి నుంచే పంట మార్కెట్‌కు రావడం ప్రారంభమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాకు రూ. 2,400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ప్రభుత్వాలు కొనుగోలు చర్యలు చేపట్టకపోవడంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి క్వింటాకు రూ. 1,700లోపు ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రతి క్వింటాకు సుమారు రూ. 700 నష్టం వస్తోందని, ఎకరానికి దాదాపు రూ. 21 వేల వరకు



నష్టం వాటిల్లుతోందని తెలిపారు. మొక్కజొన్న పండించే రైతుల్లో చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులే అధికంగా ఉన్నారని చెప్పారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి ఖర్చులు పెరగడంతో పాటు ట్రాక్టర్ల అద్దెలు, కౌలు రేట్లు కూడా అధికమయ్యాయని వివరించారు. ప్రస్తుతం మార్కెట్ ధరలతో కనీసం సాగు ఖర్చులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి, రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు మరియు మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించేందుకు కేంద్రం బాధ్యత వహించాలని కోరినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కొనుగోలు లేదా ధర వ్యత్యాసం చెల్లింపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకుడు సంజీవులు, సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, చేతివృత్తుల సంఘం నాయకుడు శివనాగయ్య, రైతు సంఘం నాయకులు రవి, స్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు మతేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ బేస్ అధిరోహించిన విద్యార్థినిని అభినంధించిన ఎమ్మెల్యే

**వెలుగోడు, మే 4, ప్రభాతవార్త:**

ప్రతిభ ముందు ఏదీ అడ్డురాదని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగులైన చిన్నారులు రాష్ట్రం నుండి 21 మంది ఎంపిక కాగా అందులో నంద్యాల జిల్లా నుంచి ఏడుగురు ఎంపిక కావడం ఎంతో గర్వించే విషయం అని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో దీని కోసం కఠినమైన శిక్షణ పొంది ఎవరెస్ట్ క్యాంపును ఏప్రిల్ 16 నుండి 30 వ తేదీ వరకు అధిరహించిన వారిలో వెలుగుగోడు గ్రామానికి చెందిన బండి స్వాతి ఏపి మోడల్ స్కూల్‌లో



ఇంటర్మీడియెట్ చదువుతుండడం ఎంతో హార్షణీయమని ఎమ్మెల్యే అన్నారు. ఎవరెస్ట బేస్ క్యాంపును అధిరోహించి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేను బండి స్వాతి మర్యాదపూర్వకంగా కలిసారు. దీంతో ఎమ్మెల్యే ఆమెను అభినంధించి నగదు పురస్కారాన్ని అందజేశారు. విద్యార్థి స్వాతి మాట్లాడుతు ఎవరెస్ట్ బేసిక్ క్యాంపును అధిరోహించేందుకు మమ్ములను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సమగ్ర శిక్ష ఎస్పిడి , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా విద్యాధికారి జనార్ధనరెడ్డి, ప్రాజెక్టు అధికారి నిత్యానందరాజుప్రోత్సాహించారని, అదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి బండి స్వాతి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్ర ప్రారంభం

**: ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**
**ఆత్మకూరు మే 4 ప్రభాతవార్త :**

సోమవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు నూతన విగ్రహాన్ని ఘనంగా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించార ముందుగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మండల ఉపాధ్యక్షుడు కొప్పారపు రవి ప్రసాద్, బాలయ్య ఆర్యవైశ్య మండల సంఘం నాయకులు శేగు కిరణ్ శేషపాణి ల తోపాటు ఆర్యవైశ్య సంఘం మహిళలు ముఖ్య అతిథులైన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని గౌడ్ సెంటర్ నుంచి ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల నడుమ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా విగ్రహ స్థలానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ అమరజీవి పొట్టి



శ్రీరాములు విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి కొబ్బరికాయ కొట్టి ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్ష ప్రాణత్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు కార్యక్రమంలో టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్ పసిఫిల్ మున్నా, కోయ హోటల్ మున్న, మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పఠాన్ నాగూర్ ఖాన్ వి ఆర్ ఎస్ పి ప్రాజెక్టు చైర్మన్ పోచ మల్లికార్జున్ రెడ్డి ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ ఆత్మకూరు క్లస్టర్ ఇంచార్జ్ కమతం శంకర్ ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు ఇస్కాల సాయి మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుంది

**హేమ సుందర్ రెడ్డి**
**డోన్ మే 4 ప్రభాతవార్త :**



రాబోయే ఎన్నికల్లో నెక్స్ట్ టార్గెట్ ఉమ్మడి రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని సీనియర్ బిజెపి నేత హేమ సుందర్ రెడ్డి అన్నారు సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇటీవలే ఐదు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించి తెలుగు రాష్ట్రాలకు సాంకేతం పంపినట్లు జరుగుతుంది అదేవిధంగా హిందుత్వాన్ని హన న ము చేస్తూ ఎందరో హిందువుల మానప్రాణాలు తీసిన టీఎంసీ అరాచక పాలనలో అంతం చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని పేర్కొన్నారు ఈ విజయం దేశ భద్రత కూడా చాలా అవసరం అని పేర్కొన్నారు బంగ్లాదేశ్ నుండి నేటితో అక్రమ చొర బాట్లు ఉండమన్నారు అలాగే అస్సాం లో డబుల్ ఇంజన్ సర్కార్పై మళ్ళీ నమ్మకంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా సమృద్ధిగా ఉందని ఫలితాలు నిరూపించాయన్ని తెలిపారు కార్యకర్తలు కష్టాన్ని దక్కిన ఫలితం లేదని ఆలు పెరుగని పోరాటాలు చేసిన బిజెపి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు బిజెపి కార్యకర్తల కష్టానికి ఫలితమే దక్కిందని పేర్కొన్నారు ఇకనుంచి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో కూడా బిజెపి పార్టీ బోలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా ఉండే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు

# ప్రమాదవశాత్తు గోశాల వరిగడ్డి దగ్ధం..

**: రూ.2 లక్షల నష్టం**
**కౌతాళం, మే 4, ప్రభాతవార్త:**



కౌతాళం మండలం మేలిగనూరు గ్రామంలో ప్రమాదవశాత్తు గోశాలకు చెందిన వరిగడ్డి దగ్ధమై సుమారు రూ.2 లక్షల మేర నష్టం సంభవించింది. అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిపారు. దీంతో గోశాల సంబంధించిన గడ్డి నిల్వ ఉంచిన పెద్ద ఎత్తున వరిగడ్డి మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న గ్రామస్తులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే భారీ నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేస్తూ, బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలని అధికారులను కోరుతున్నారు.

# ఎమ్మిగనూరులో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



**ఎమ్మిగనూరు టౌన్, మే 4, ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు పట్టణములోని గాంధీ సర్కిల్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎమ్మిగనూరు టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్నలు కలిసి, ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ, రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేకంగా గాంధీ సర్కిల్ వంటి రద్దీ ప్రాంతాల్లో వాహనాలను సక్రమంగా పార్క్ చేయాలని, రోడ్డుపై అనవసరంగా ఆగకుండా ఉండాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించగలమని ఆమె పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయండి

**: దళిత కానిస్టేబుల్ మహేష్ ను అవమానించడం బాధాకరం**
**కర్నూలు హాస్పిటల్ మే 4 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కర్నూల్లో దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద వారు ధర్నా చేశారు. దళిత పోలీస్ కానిస్టేబుల్ పై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతో బాధాకరమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దళిత జేఏసీ నాయకులు మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కు చెందిన యువకుడి ఆత్మహత్య విషయంలో పరామర్శకు వెళ్లిన ఎస్వీ మోహన్ రెడ్డి త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహేష్ అనే కానిస్టేబుల్ పై అసత్య ఆరోపణలు చేశారని చెప్పారు. దళిత కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన ఎస్వీ మోహన్ రెడ్డిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత జేఏసీ నాయకుడు అంబారి చంద్రశేఖర్.. త్రీటౌన్ సీఐ శేషయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జూటూరు రవి కుమార్, గున్నా మార్కో, క్రాంతి కుమార్, సుంకన్న, పామన్న, ప్రభాకర్, ఏసు, మోహన్, ప్రవీణ్, సునీల్, ఆనంద్, ప్రవీణ్ కుమార్, ఈశ్వర్, శివ, మణి ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

